

## ఘనంగా ఏసీపీ నలబోల రమేష్ జన్మదిన వేడుకలు

8లో..

# వరంగల్ వాయిస్

Evening Daily

సంపుటి : 04 | సంచిక : 215
పేజీలు : 08 | వెల: రూ.5/-

సోమవారం
మే 26, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net



2లో..

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



2లో..

## విద్యుత్ కార్మికులకు కోటి ప్రమాద బీమా

- దేశ చరిత్రలోనే రికార్డు
- ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనకు అద్దం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



8లో..

## అందుబాటులోకి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

- నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు



2లో..

## బీరన్నకు లగ్న బోనం

- కన్నుల పండువగా పెద్ద పండుగ
- బోనమెత్తిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వివరాలు 2లో..

# ఒక జేసీబీ.. 15 ట్రాక్టర్లు





- మొరం చాటున గుప్త నిధుల వేట
- అధికార, ప్రతిపక్ష నాయకుల ములాఖత్
- నెంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లతో మొరం తరలింపు
- అడ్డుకుంటే దాడులే..
- దిక్కున్నచోట చెప్పకోండంటూ హూంకరింపు
- బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్న స్థానికులు

అక్కడ అధికార, ప్రతిపక్ష నాయకులంతా ములాఖత్ అయ్యారు. మొరం చాటున గుప్త నిధుల వేటకు శ్రీకారం చుట్టారు. పర్వతగిరి మండల కేంద్రంలోని శివాలయం రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డ్ పక్కనున్న ప్రభుత్వ భూమిని వారి అక్రమ దందాకు అడ్డాగా మార్చుకున్నారు. ఒక జేసీబీ..15 ట్రాక్టర్లలో అడ్డూ..అదుపూ లేకుండా మొరం తరలిస్తూ జేబులు నింపుకుంటున్నారు. ప్రభుత్వ భూమిలో మొరం తోలకం తప్పని తెలిసినప్పటికీ కాసులకోసం కక్కుర్తి పడిన నాయకులు అంతా మా ఇష్టం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఎవరైనా అడ్డుకునే ప్రయత్నం చేస్తే దాడులకు పాల్పడుతున్నారు. నీకు దిక్కున్నచోట చెప్పకోండంటూ హూంకరిస్తున్నారు. అయితే స్థానికులు మాత్రం అది మొరం దందా కాదు.. గుప్త నిధులకోసం వేట అంటూ చెప్పకొంటున్నారు. కాకతీయ రాజుల ఆనవాళ్లు మెండుగా ఉన్న పురాతన గ్రామం 'ప్రతాపగిరి' ప్రస్తుతం 'పర్వతగిరి' లో శిథిలావస్థలో ఉన్న పురాతన ఆలయాలు మెండుగా ఉన్నాయి. గతంలోనూ పలుమార్లు గుప్త నిధులకోసం ఇక్కడే తవ్వకాలు జరిపారు. దీంతో అధికార, ప్రతిపక్ష నేతలు కలిసి చేస్తున్నది గుప్త నిధుల వేట అంటూ స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు.

- వరంగల్ వాయిస్, పర్వతగిరి



# ఒక జేసీబీ.. 15 ట్రాక్టర్లు

- మొరం చాటున గుప్త నిధుల వేట
- అధికార, ప్రతిపక్ష నాయకుల ములాఖత్
- నెంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లతో మొరం తరలింపు
- అడ్డుకుంటే దాడులే..
- దిక్కున్నచోట చెప్పకోండంటూ హుంకరింపు
- బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్న స్థానికులు

**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** అది చూసేందుకు మొరం దందాలా కనిపించినా అక్కడ జరుగుతున్నది గుప్త నిధుల తవ్వకాలంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. పర్వతగిరి మండల కేంద్రంలోని శివాలయం రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డ్ పక్కనున్న ప్రభుత్వ భూమి అక్రమార్కులకు అడ్డాగా మారిందన్న ఆరోపణలున్నాయి. తమ గుప్త నిధుల దందా బయటికి పొక్కకుండా ఉండేందుకు అటు అధికార పార్టీ, ఇటు ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలను సమన్వయ పర్చడంలో మండల కేంద్రానికి చెందిన ఓ నాయకుడు కీలకంగా వ్యవహరిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే గతంలో రైతులను పోలీస్ స్టేషన్ లో పెట్టి వ్యవసాయ పొలం నుంచి రహదారిని ఏర్పాటు చేసిన ఘనులే మళ్లీ మొరం దందా చాటున గుప్త నిధుల వేటకు తెరలేపినట్లు స్థానికంగా చెప్పుకొంటున్నారు.

## ఎమ్మెల్యే పేరు చెప్పి..

అధికార, ప్రతిపక్ష నాయకుల ములాఖత్ తో వారి అక్రమ దందా మూడు టిప్పర్లు.. ఆరు ట్రాక్టర్లు అన్న చందంగా సాగుతోంది. స్థానిక ఎమ్మెల్యేతోపాటు స్థానిక నేతల పేర్లు చెబుతూ ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా దందాను కొనసాగిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ ట్రిప్పును రూ.1,500 అమ్ముకుంటు జేబులు నింపుకుంటున్నారు. అయితే ఇక్కడ కూడా ఒక తిరకాసు ఉంది. అక్రమంగా మొరం అమ్ముకుంటున్నా బయటికి చెప్పేది మాత్రం రైతుల పేర్లే అంటూ ఆరోపిస్తున్నారు.

## నెంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లు..

డంపింగ్ యార్డ్ పక్కనున్న ప్రభుత్వ భూమిలో ఒక జేసీబీ, 15 ట్రాక్టర్లను వినియోగిస్తూ అక్రమం దందాను కొనసాగిస్తున్నారు. అయితే ఆ ట్రాక్టర్లకు కేడా నెంబర్ ప్లేట్లు లేకపోవడం గమనార్హం. ఎలాంటి నెంబర్ ప్లేట్ లేకుండా దర్జాగా తిరుగుతున్నా వాటిని ఆపే వారే లేకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## అడ్డుకుంటే దాడులే..

గతంలో రైతులను పోలీస్ స్టేషన్ లో పెట్టి వ్యవసాయ పొలం నుంచి రహదారిని ఏర్పాటు చేసిన ఘనులే మళ్లీ మొరం దందా చాటున గుప్త నిధుల వేటకు తెరలేపినట్లు స్థానికంగా చెప్పుకొంటున్నారు. మమ్ములను అడ్డుకునే వారే లేరంటూ బహిరంగంగానే చెప్పుకొంటూ ఇష్టారాజ్యంగా తమ దందాను కొనసాగిస్తున్నారు. రాజకీయ నాయకులు, అధికారుల అండదండగా మాకు మెండుగా ఉన్నాయంటూ హుంకరిస్తున్నారు. ఎవరైనా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తే దాడులకు పాల్పడుతున్నారు. నీ దిక్కున్న చోట చెప్పుకోండంటూ హెచ్చరిస్తున్నారు.

## గుప్త నిధుల ఆనవాలు..

మొరం దందా వెనుక గుప్త నిధుల తవ్వకాలు పట్టపగలే చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పురాతన గ్రామం 'ప్రతాపగిరి' ప్రస్తుత 'పర్వతగిరి' గా పిలుస్తున్న ఈ ప్రాంతంలో కాకతీయ రాజుల అనవాళ్లు, పాత దేవాలయాలు, శిలా సంపదలు మెండుగా ఉండటంతో గుప్త నిధులు ఉంటాయన్న నెపంతో గతంలో పలుమార్లు గుప్త నిధులకోసం వేటగాళ్లు పర్వతగిరి గుట్టల చుట్టూ అనేక తవ్వకాలు చేసిన ఆనవాళ్లు ఉన్నాయి. అదే సమయంలో వారు నిర్వహించిన క్షుద్ర పూజలను చూసి స్థానికులు భయభ్రాంతులకు గురైన సందర్భాలున్నాయి. అయితే ఇప్పుడు జరుగుతున్నది కూడా గుప్త నిధుల కోసమే వేట అంటూ స్థానికులు చెప్పుకొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్య తీసుకుని అక్రమం మొరం దందాకు అడ్డుకట్ట వేయడంతోపాటు గుప్తనిధుల వేటపై వారు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. నగరంలోని చేపట్టిన పలు అభివృద్ధి పనులకు సోమవారం ఆమె శంకుస్థాపన చేశారు. 49వ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో ఎంపీ లాడ్స్ నిధులు రూ.20 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ.. ప్రతి ఊరికి రోడ్డు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికులకు కోటి ప్రమాద బీమా

- దేశ చరిత్రలోనే రికార్డు
- ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనకు అద్దం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** విద్యుత్ కార్మికులకు కోటి రూపాయల ప్రమాద బీమా అందించడం దేశ చరిత్రలోనే ఒక రికార్డు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఉదయం ప్రజాభవన్ లో ఎన్పీడీసీఎల్ పరిధిలోని కరీంనగర్ సర్కిల్ చెంజర్ల సెక్షన్లలో పనిచేస్తున్న జోగు నరేష్ విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన వారి భార్య సుష్మకు కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కు, కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేసిన సందర్భంగా డిప్యూటీ సీఎం ప్రసంగించారు. విద్యుత్ కార్మికుడికి కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును అందించడం కేవలం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వంలోని సాధ్యమైందన్నారు. గతంలో కార్మికుల కోసం ఏ ప్రభుత్వం ఇంత గొప్పగా ఆలోచన, ప్రయత్నం చేయలేదని తమ ప్రభుత్వంతోనే ఇది సాధ్యపడిందని తెలిపారు. ప్రమాద బీమాతో పాటు, కారుణ్య నియామక పత్రం అందించడం ప్రభుత్వ ఆలోచన, నిబద్ధత, కార్యాచరణకు అద్దం పడుతుందన్నారు. కార్మికులకు ప్రమాద బీమా పథకాన్ని మొదట సింగరేణిలో ప్రవేశపెట్టిన విషయాన్ని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. కోటి రూపాయల పైబడి ప్రమాద బీమా విద్యుత్ సంస్థలో పనిచేసే కార్మికుల అందరిలో ఓ కొత్త భరోసా నింపుతుందని పేర్కొన్నారు. విద్యుత్ ఉద్యోగులు అంకితభావంతో రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డిప్యూటీ సీఎం కోరారు. ప్రభుత్వ ఆలోచనను సమర్థవంతంగా అమలు చేసిన ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డిని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, విద్యుత్ శాఖ డైరెక్టర్లు బి.అశోక్ కుమార్, టి.సదర్ లాల్, వి.తిరుపతి రెడ్డి , టి.మధుసూదన్, బ్యాంకు ఉన్నతాధికారులు సర్వేశ్ రంజన్, కె.భాస్కర్ రావు, డి.అపర్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బీరన్నకు లగ్న బోనం

**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్ పరిధిలోని హసన్ పర్తి బీరన్న ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ బీరన్న కామరాతి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే నాగరాజు, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ సభ్యులు నమ్మిండ్ల శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినార. వీరన్న కామారాతి బోనాల పండుగ సందర్భంగా గొల్ల కురుమల కుటుంబ సభ్యులు బోనమెత్తుకొని డోలు బృందాలు, శివసత్తుల నృత్యాల మధ్యన సాగింది. బిరన్న స్వామికి ఇష్టమైన పాలు, బెల్లం, బియ్యంతో నైవేద్యాన్ని కుమ్మరి కుండలో తయారుచేసి బండారి, బంతిపూలు మామిడి తోరణంతో అలంకరించి సాంప్రదాయ దుస్తులను ధరించి కురుమ గొల్ల మహిళలు లగ్న బోనములు నెత్తిపై ధరించి ఇంటి నుంచి బోనంతో గడప దాటే సమయంలో ఇంటి యజమానుడు బిందెలో నీళ్లు తీసుకువచ్చి బోనానికి ఆరగింపు చేశారు. ప్రతి ఇంటి నుంచి లగ్న బోనాలు మహిళలు నెత్తిపై ధరించి ఇంటి ఆడపడుచులు మంగళ హారతులతో గ్రామంలోని వీధుల గుండా స్వామి ఆలయానికి బయలుదేరారు. దీంతో హసన్ పర్తి గ్రామంలోని ప్రతి వీధిలో బోనాల పండుగ వాతావరణం కనిపించింది. కురుమ డోలు చప్పులతో కురుమ ఒగ్గు పూజారులు నృత్యాలు, విన్యాసాలు చేస్తూ సందడి చేశారు. ప్రాంతమంతా మైకులలో బిరన్న నామస్మరణతో మారు మోగింది. స్వామివారికి ఇష్టమైన నైవేద్యాన్ని ఆకులో పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఒగ్గు కురుమ పూజారులచే లగ్న పట్నం వేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గొల్ల కురుమ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న వీరన్న కామారాతి బోనాల పండుగలో పాల్గొని బోనమెత్తి ఆలయంలో ప్రత్యేక పూజలు చెసి స్వామి వారి ఆశీస్సులు పొందడం సంతోషంగా ఉందన్నారు. గుడికి వచ్చే రోడ్డుకు రూ.5 లక్షల నిధులు మంజూరు చేయించి త్వరలోనే రోడ్డు నిర్మాణం చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఏఎంసీ వైస్ తంగేళ్లపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, 66 వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, సీనియర్ నాయకులు మీసం సురేందర్ రెడ్డి, ఎల్ ఐ సి వెంకన్న, పెద్దమ్మ నరసింహారాములు, బల్సుకురి శ్రీనివాస్, జన్ను రవీందర్, మేకల ఆనంద్, తాళ్ల మధు, శీలం రమేష్ పార్టీ నాయకులు, గొల్ల కురుమ సోదరులు భక్తులు పాల్గొన్నారు.



# సేంద్రియ వ్యవసాయంతో ఆరోగ్యం, ఆదాయం

**◆ జేబీడీ సొసైటీ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రావు**



**వరంగల్ వాయిస్, రేగొండ :** సేంద్రియ ఎరువులు వాడిన నేల సారవంతంగా మారుతుందని జిల్లా వ్యవసాయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సిరికొండ తిరుపతిరావు అన్నారు. రేగొండ మండలం, చెన్నాపూర్ గ్రామంలో జేబీడీ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సేంద్రియ వ్యవసాయంపై రైతుల అవగాహన సదస్సులో ముఖ్య అతిథులుగా మ్యాజిక్ రైస్ శ్రీకాంత్, సొసైటీ గౌరవ అధ్యక్షులు పున్నం రాజిరెడ్డి, భగీరథ రాజేశ్వరరావు విచ్చేసి మాట్లాడారు. సిరికొండ తిరుపతి రావు మాట్లాడుతూ రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందుల వాడకంతో పండించే పంటలతో తయారుచేసే ఆహార ఉత్పత్తులు విషపూరితమై మనుషుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందన్నారు. సేంద్రీయ ఉత్పత్తులకు బహిరంగ మార్కెట్లో డిమాండ్ లేదనుకుంటే రైతులు తమ వరకైనా సేంద్రీయ పంటలు పండించి, ఆరోగ్యాలు కాపాడుకోవాలన్నారు. సేంద్రియ ఉత్పత్తులను ప్రజలకు క్రమంగా పరిచయం చేస్తే వారే ఆ ఉత్పత్తులు కొనుగోలు చేస్తారన్నారు. విషతుల్యమైన ఆహార పదార్థాలను ఉత్పత్తి చేసి భవిష్యత తరాలకు ముప్పు కలిగించవద్దని సూచించారు. గోఆధారిత, సేంద్రీయ సాగు ఎలా చేయాలి, దాంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. రైతులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం చెప్పారు. సేంద్రీయ సాగుకు ముందుకు వచ్చిన రైతులకు 230 ఎకరాలకు గాను దేశీ వరి విత్తనాలను పంపిణీ చేశారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా రైతుల పండించిన పంటలను జేబీడీ సొసైటీ తరుపున వరి పంటలో మద్దతు ధర అగ్రిమెంట్ నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ సేంద్రీయ ఎరువుల ద్వారా పంటలు సాగు చేస్తే ఎంతో మేలు కలుగుతుందని, భూసారానికి ఎలాంటి ముప్పు కూడా ఉండదన్నారు. ఇటీవల కాలంలో సేంద్రీయ ఎరువులతో పండించిన ఉత్పత్తులకు ఆదరణ పెరుగుతుందన్నారు. ప్రజలు కరోనా వచ్చాక ఆరోగ్యంపై అవగాహన పెంచుకుంటున్నారన్నారు. సేంద్రీయ, ప్రకృతి సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తుల వినియోగంపై ఆసక్తి చూపుతున్నారన్నారు. ప్రకృతి సేద్యం వల్ల దిగుబడి కొంత తగ్గినా, రుచి బాగుంటుందని, ఆరోగ్యానికి మేలు చేస్తుందని వివరించారు. సాధారణ పద్ధతిలో సాగుచేసిన వాటితో పోలిస్తే ప్రకృతి సేద్యంతో పండిస్తే మార్కెట్లో ఎక్కువ ధర లభిస్తుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో చిట్యాల రాంరెడ్డి, వేషాల సాంబయ్య వేషాల తిరుమల ,మణికుమార్ అక్కల రమేష్ , చాంద్ పాషా షేక్ హుస్సేన్, అధిక సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా విష్ణు రెడ్డి



**వరంగల్ వాయిస్, రేగొండ :** నూతన గోరి కొత్తపల్లి మండలం, రామగుండాలపల్లి యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడి కట్కూరి విష్ణు రెడ్డిని చిగురుమామిడి కుమారస్వామి, పొనుగోటి వీరబ్రహ్మం ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఆదివారం ఎంపీటీసీ పరిధి ఇంచార్జిలు చిగురుమామిడి కుమారస్వామి, ఓబీసీ మండల అధ్యక్షుడు పొనుగోటి వీరబ్రహ్మం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షుడు విష్ణు రెడ్డికి నియామకపత్రాన్ని అందజేశారు. యూత్ ఉపాధ్యక్షుడిగా కట్కూరి మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గోపు వినీత్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ముడుతనపల్లి రాజు, ఉపాధ్యక్షులుగా మడత విష్ణు, ఏడేల్లి మల్లారెడ్డి, ఏడేల్లి తిరుపతి, రైతు కమిటీ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, ఎడెల్లి మహేందర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోగా వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి శ్రీకాంత్ , గ్రామ మాజీ సర్పంచ్ కోమ్మిడి పద్మ కొమురారెడ్డి, ఓబీసీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అల్లం గోపి ఉపాధ్యక్షుడు పంచక గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# 31న మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం



**వరంగల్ వాయిస్, దామెర :** భారతదేశ అత్యున్నత పౌర పురస్కారాల్లో ఒకటైన పద్మశ్రీ ను భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న మంద కృష్ణ మాదిగ ఈ నెల 31న ఢిల్లీ నుండి వరంగల్ నగరానికి విచ్చేయనున్నారు. ఆయనకు ఘన స్వాగతం పలకేందుకు ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి), అనుబంధ సంఘాల శ్రేణులు జాతీయ స్థాయిలో పెద్దఎత్తున పాల్గొననున్నాయి. 31న వరంగల్ రైల్వే స్టేషన్ వద్ద ఆయనకు స్వాగతం పలకాలని ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపోగు సురేష్ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం దామెర మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోవిందు రవికుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన రుద్రపోగు సురేష్ మాదిగ ఈ విషయాన్ని వెల్లడించారు. అదే రోజు వరంగల్ లో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సు కూడా జరుగనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ రాష్ట్ర నాయకుడు మంద రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్ను దినేష్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు బండారి సురేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకుడు సంఘాల భరత్ మాదిగ, గ్రామ అధ్యక్షుడు వెల్పుల శ్రీనివాస్ మాదిగ, గ్రామ కార్యదర్శి కొడకండ్ల శ్రీనివాస్ మాదిగ, ఎంవైఎస్ గ్రామ అధ్యక్షుడు ఈరెల్లి హరీష్ మాదిగ, మండల ఉపాధ్యక్షుడు ప్రదీప్ మాదిగ, బుర్ర రాజశేఖర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి గజ్జి మధుకర్ మాదిగ, సీనియర్ నాయకులు చిలువేరు సూర్య కిరణ్ మాదిగ, దండు సిద్ధార్థ మాదిగ, రాకేష్ మాదిగ, దామర రాజు, కొడకండ్ల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో సరస్వతి పుష్కర భక్తుల సందడి

**తిరుగు ప్రయాణంలో స్వామివారి దర్శనం**



**వరంగల్ వాయిస్, గణపురం :** గత 12 రోజులుగా కొనసాగుతున్న కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారి దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో కోటగుళ్లను సందర్శిస్తున్నారు. సోమవారం పుష్కరాలకు చివరి రోజు కావడంతో పెద్ద ఎత్తున ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ ప్రాంతా నికి చెందిన భక్తులే కాకుండా ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల భక్తులు కూడా కోటగుళ్లను సందర్శించారు. ఆలయాన్ని సందర్శించిన భక్తులకు ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఆలయ విశిష్టతను వివరించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు.

# టీజేఎఫ్ రజతోత్సవం పోస్టర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాల్లో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) 25 వసంతాల రజతోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన టీయూడబ్ల్యూజే, హెచ్143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు లెనిన్ తమ ప్రసంగంతో జర్నలిస్టులలో స్ఫూర్తి నింపారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై, తమ ఐక్యతను చాటిచెప్పిన యూనియన్ మిత్రులు మే 31న హైదరాబాద్‌లోని జలవిహార్‌లో జరగనున్న రజతోత్సవ వేడుకలకు ఇది ట్రైలర్ మాత్రమేనని, అసలు వేడుకను బ్లాక్‌బస్టర్ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ విజయానికి కృషిచేసిన జిల్లా కన్వీనర్, టీయూడబ్ల్యూజే, హెచ్143 మద్దినేని గుట్టయ్య, గాడేపల్లి శేఖర్, పల్లె శ్రీనివాస్‌లను లెనిన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య, కో కన్వీనర్స్ గాడేపల్లి శేఖర్, పల్లె శ్రీనివాస్, టౌన్ అధ్యక్షుడు హనుమండ్ల రామకృష్ణ రెడ్డి, ఉపాధ్యక్షులు కిరణ్, అంబటి వెంకన్న, రాసురి లక్ష్మణ్, జనరల్ సెక్రటరీ నల్లకుంట్ల కరుణాకర్, కోశాధికారి తప్పేట్ల రాజు, సహాయ కార్య దర్శి గుంటి శ్రీధర్, తోకల రామచంద్రు, కమిటీ సభ్యులు నవీన్, సీతారాం, యాకుబ్ పాషా, సీనియర్ పత్రికేయులు గౌస్ పాషా బానోత్ చందు, పసుపులేటి వెంకటేశ్వర్లు, దేవేంద్ర చారి, ఇండ్ల మహేష్, మాదాసు మహేష్, లావుడియా మనోహర్ చౌహన్ మరియు సోషల్ మీడియా ఇంచార్జి తేజావత్ శ్రీనులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ లు ఐక్యంగా ఉద్యమించాలి



**వరంగల్ వాయిస్, దామెర :** ముదిరాజ్ లు ఐక్యంగా ఉద్యమించాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. దామెర మండల కేంద్రంలో ఆదివారం ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) మండల కమిటీ ఎన్నికలు నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా ఆలేటి ప్రవీణ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా పిట్టల అరవింద్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా సొనబోయిన కిరణ్ ముదిరాజ్, గోల్కొండ సందీప్ ముదిరాజ్, బండారి ప్రదీప్ ముదిరాజ్, కోశాధికారి తిగుళ్ల వెంకటేష్ ముదిరాజ్, కార్యవర్గ సభ్యులుగా ఆలేటి సాత్విక్ ముదిరాజ్, కిన్నెర హేమంత్ ముదిరాజ్, గోనెల వెంకటేష్ ముదిరాజ్, పిట్టల అభిలాష్ ముదిరాజ్, పిసర గణేష్ ముదిరాజ్, దినేష్ ముదిరాజ్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా మెపా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ విద్యా ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో ముదిరాజ్ లకు న్యాయం చేకూర్చే విషయంలో మెపా ముందుకు దూసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. రాష్ట్ర జనాభాలో ముదిరాజ్ లు అధిక శాతం ఉన్నప్పటికీ అన్ని రంగాల్లో అణచివేతకు గురవుతున్నారని ముదిరాజ్ లు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీ మాట్లాడుతూ మెపా బలోపేతానికి కట్టుబడి పని చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మెపా రాష్ట్ర సలహాదారులు పులి ప్రభాకర్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజ్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షుడు పులి రాజేష్ ముదిరాజ్, సొసైటీ మాజీ డైరెక్టర్లు పిట్టల మొగిలి ముదిరాజ్, ఆలేటి లింగమూర్తి ముదిరాజ్, సోనబోయిన కిషోర్ ముదిరాజ్, సోనబోయిన రాజ్ ముదిరాజ్, ఆలేటి జనార్ధన్ ముదిరాజ్, పిట్టల తిరుపతి ముదిరాజ్, ఆలేటి ఐలయ్య ముదిరాజ్, గోనెల గోపాల్ ముదిరాజ్, ఆలేటి నాగరాజు ముదిరాజ్, గోల్కొండ గంగరాజ్ ముదిరాజ్, పిసర దినేష్ ముదిరాజ్, గణేష్, పిట్టల అభిలాష్ ముదిరాజ్, ఆలేటి సాకేత్ ముదిరాజ్, లింగమూర్తి ముదిరాజ్, సునీల్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సిటీ స్కాన్ ఇన్స్టాల్‌కి టీజీఐఎండీసీ నుంచి గ్రీన్ సిగ్నల్

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**వరంగల్ వాయిస్, జనగామ :** మరో 15 రోజుల్లో స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కొత్త సిటీ స్కాన్ ఇన్స్టాల్ ప్రక్రియ పూర్తి అవుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు .ఈ ఆర్బిఐఎస్ కంపెనీకి సంబందించిన కొత్త సిటీ స్కాన్ మంజూరు అయినప్పటికీ పాత స్కాన్ మిషన్ ఎలాపడితే అలా తొలగించి పక్కన పెట్టడం వల్ల ఆసుపత్రిలో ఉన్న వారికీ రేడియేషన్ ఇబ్బందులు ఎదురవుతాయని ఇన్నిరోజులు కొత్త మిషన్ ని ఇన్స్టాల్ చేయలేదన్నారు. బయోమెడికల్ ఇంజనీరింగ్ కమిటీ ఆసుపత్రిని సందర్శించి కొత్త మిషన్ ఏర్పాటుకి సంబందించిన అంశాలను పరిశీలించి పాత మిషన్ ను జాగ్రత్తగా ఎలాంటి రేడియేషన్ ఇబ్బందులు తలెత్తకుండా తొలగించాలని టీఎస్ఎంఐడీసీకి రిపోర్ట్ ఇచ్చిన అనంతరం గత వారం పాత మిషన్ తొలిగించి కొత్తది ఇన్స్టాల్ చేసేందుకు అనుమతి లభించిందన్నారు. ఈ ప్రక్రియ ఈరోజు నుంచే మొదలవుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తి అవ్వడానికి 15 రోజులు పడుతుందని, ఆ తర్వాత నిరుపేద రోగులకు సిటీ స్కాన్ సేవలు అందుబాటులో వస్తాయని కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

## శ్మశాన వాటికలో అభివృద్ధి పనులు

### బోరు వేయించిన కార్పొరేటర్ పల్లం పద్మ



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 32వ డివిజన్‌లో ఉన్న జై బీమ్ శ్మశాన వాటిక అభివృద్ధికి ఒక కీలక ముందడుగు పడింది. తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ–మురళీధర్ రావు ఆదేశాల మేరకు, స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి శ్మశాన వాటికలో బోరు వేయించే పనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పద్మ రవి మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా శ్మశాన వాటికలో అభివృద్ధి పనులు చేపట్టామని, స్నాన గదులు, విశ్రాంతి గదులు, లాకర్లు వంటి సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, అలాగే నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు సందీప్, బొమ్మల అంబేద్కర్, నీలం మల్లేశం, నీలం వినీత్ తో పాటు సంబంధిత అధికారులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ



**వరంగల్ వాయిస్, గణపురం :** మండల కేంద్రానికి చెందిన అల్లెపు హరీష్ ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న భూపాలపల్లి శాసనసభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు వారి ఇంటికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు, భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, గణపురం టౌన్ ప్రెసిడెంట్ ఓరుగంటి కృష్ణ, భూపాలపల్లి జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పోశాల మహేష్ గౌడ్, సీనియర్ నాయకులు దూడపాక దుర్గయ్య, మాజీ వార్డు సభ్యులు గ్రంథం ఓధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## మునీర్ మృతి కార్మిక వర్గానికి తీరని లోటు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సీనియర్ పాత్రికేయుడు, కామ్రేడ్ మునీర్ మృతి కార్మిక వర్గానికి తీరనిలోటని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో జన్మించిన మునీర్ విద్యార్థి దశలోనే వామపక్ష భావజాలానికి ఆకర్షితుడై, యువజన, విద్యార్థి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నాడు. అనంతరం భూస్వామ్య, పెత్తందారీ శక్తుల అరాచకాలకు వ్యతిరేకంగా జరిగిన ప్రజా పోరాటాలలో ముందు వరుసలో ఉన్నాడు. సింగరేణిలో ఉద్యోగం చేస్తూ కార్మికుల హక్కుల కోసం పాటుపడి, వారి మనస్సు గెలిచిన మునీర్, ప్రజల చైతన్యానికి జర్నలిస్టు వృత్తిని ఆశ్రయించి వివిధ పత్రికలలో పనిచేశాడు. ఆయన ప్రజా సమస్యలపై విస్తృతంగా ఆర్టికల్స్ రాసి, వాటి పరిష్కారానికి కృషి చేశాడు. దేశ, రాష్ట్ర రాజకీయాలపై లోతైన విశ్లేషణలతో సమాజానికి స్పష్టమైన దిశానిర్దేశం చేసిన మునీర్, ప్రజలకు మంచి సందేశం అందించేవాడని వెంకట్రాములు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మలిదశ ఉద్యమంలో, ముఖ్యంగా సింగరేణి కోల్‌బెల్ట్ ప్రాంతంలో మునీర్ పోషించిన క్రియాశీలక పాత్ర మరువలేనిదని చెప్పారు. నిర్బంధాలకు భయపడకుండా, తాను నమ్మిన సిద్ధాంతాలు, ఆశయాల కోసం అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తిగా మునీర్‌ను వెంకట్రాములు కొనియాడారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన బోధన

**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** మండలంలోని భీంపల్లి పాఠశాలలో గ్రామ స్థాయి స్వయం సహాయక బృందాల మహిళలు, తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి మాట్లాడుతూ నిరక్షరాస్యులైన మహిళలకు చదవడం, రాయడం నేర్పించడం మనందరి బాధ్యత అన్నారు. మహిళల భాగస్వామ్యం వల్లనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తమ పాఠశాల అందిస్తున్న సౌకర్యాలను గురించి తెలియజేసి, పిల్లలను తమ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటికొండ వీరస్వామి మాట్లాడుతూ ప్రత్యేకంగా మహిళలు అక్షరాస్యులు అయితే కుటుంబం తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. మార్పును ఆహ్వానించి అందరూ విద్యావంతులైతే అందరికీ ప్రయోజనామన్నారు. ఉల్లాస్ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులు అందరిని అక్షరాస్యులుగా మార్చుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. గత సంవత్సరం నుంచి తమ పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు నిర్వహించామని, ఈ సంవత్సరం కూడా ప్రీ ప్రైమరీ



తరగతులు ఉంటాయని తెలియజేశారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిస్తున్నామని, కాబట్టి, తప్పనిసరిగా బడి ఈడు పిల్లలందరినీ తమ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ భీంపల్లి పాఠశాల ఉపాధ్యాయ బృందం, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, జ్యోత్స్న, సుజాత స్వయం సహాయక బృందాల వీఓఏ మమత, త్రివేణి, స్వయం సహాయక సంఘాల సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ది వుండెడ్ హార్ట్ – సమాజాన్ని ప్రభావితం చేసిన దీర్ఘ కవితా



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** కణిక– అక్షరయాన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సాహిత్య కార్యక్రమంలో, ప్రముఖ కవయిత్రి, రచయిత్రి, ఆల్ ఇండియా రేడియో సీనియర్ అనౌన్సర్, అక్షరయాన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు అయినంపూడి శ్రీలక్ష్మి రచించిన ది వుండెడ్ హార్ట్ అనే దీర్ఘ కవితపై సమీక్షల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కణిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు, మోటివేషనల్ స్పీకర్, రచయిత్రి రమాదేవి కులకర్ణి సమన్వయంతో నిర్వహించారు. హైదరాబాద్ రవీంద్ర భారతి లో జరిగిన ఈ సభలో మాతృవందనం కార్యక్రమానికి అనుసంధానంగా సమీక్షల పోటీ ఫలితాల వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, పూర్వ ఎన్నికల అధికారి పార్థసారథి (ఐఏఎస్) ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ది వుండెడ్ హార్ట్ కవితను వారు "గాయపడ్డ హృదయాలకు లేపనం లాంటి సాహిత్య కృతి"గా అభివర్ణించారు. ఇది రెండు చందమామల అగ్ని గీతంలా ప్రజలను ప్రభోధించే ఘనమైన రచనగా పేర్కొన్నారు. పుస్తక సమీక్ష విజేతలు, ప్రథమ బహుమతి మక్కువ అరుణకుమారి, మంత్రి ప్రగడ శ్రీనివాసరావు ద్వితీయ బహుమతి, టేకుమళ్ల వెంకటప్పయ్య, లహరి తృతీయ బహుమతి, నామని సుజనా దేవి, విజేతలుగా నిలిచిన అందరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సృజన గుమ్మళ్ల ఐఏఎస్, రష్మీ కండ్లేకర్, మిస్ట్రెస్ తెలంగాణ దుంప శ్రీదేవి అభిజ్ఞ భారతి చైర్మన్, సీతా చారిటబుల్ ట్రస్ట్ రాణి నల్లమోతు, కవులు కళాకారులు పాల్గొన్నారు.

## ఇండ్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టించాలి



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** సీపీఐ పార్టీ రఘునాథపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల ముందు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, మండల కార్యదర్శి కావటి యాదగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "కంచనపల్లి గ్రామంలో గత ప్రభుత్వం హయాంలో 8 సంవత్సరాల క్రితం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించబడినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం వచ్చాక పేదలకు ఇళ్లు కేటాయించడంలో విఫలమైంది. ఇండ్లు లేని నిరుపేదలకు తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలన్నారు. ఇల్లు కేటాయించకపోతే సీపీఐ పేదలకు స్వయంగా పంచుతుందని హెచ్చరించారు. అదేవిధంగా, ఇందిరమ్మ ఇళ్లు ఇప్పటికీ ఏ గ్రామంలో ప్రారంభించలేదని తెలిపారు. పైగా, ఇప్పటికే నిర్మించిన ఇళ్లను కాంగ్రెస్ కార్యకర్తలకే కేటాయిస్తామంటూ అన్యాయంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వాస్తవంగా ఇల్లు లేని పేదలకే ఇందిరమ్మ ఇల్లు రావాలని, లేకపోతే గత ప్రభుత్వాన్ని ఎదుర్కొన్న పరిస్థితినే ఈ ప్రభుత్వానికి ఎదురవుతుందని వారు హెచ్చరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి కందుకూరి మల్లేశం, పసుల దానేలు, నాలుక పెల్లి దావీదు, గుంగళ్ల వెంకటయ్య, భూమండల సుధాకర్, నాలుక పెల్లి శాంత కవిత, కావటి కీర్తిక తదితరులు పాల్గొన్నారు.

# పాత వారిపై నిర్లక్ష్యం.. కొత్త వారికే ప్రాధాన్యం

◆ కాంగ్రెస్ కార్యకర్తల నిరసన

**వరంగల్ వాయిస్, దామెర :** గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యాచరణలో అన్యాయం జరిగుతోందని, పాతకాలం నుంచి కష్టపడి పనిచేస్తున్న పార్టీ కార్యకర్తలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఊరుగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేల్పుల మధుకర్ ఈ విషయాన్ని వెల్లడించారు. గత కొన్ని సంవత్సరాలుగా పార్టీ కోసం తమ జీవితాన్ని అంకితంగా కట్టబెట్టిన కార్యకర్తలను పక్కన పెట్టి, ఇటీవలి కాలంలో పార్టీలో చేరిన కొంతమంది నాయకులకు ప్రాధాన్యం ఇవ్వడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ కమిటీలు, గ్రామ కమిటీలు వంటి కీలక పదవుల్లోకి కొత్తవారిని నియమించడం వల్ల పార్టీ పాత జెండాదారులకు నిరాశ కలిగిందన్నారు. అంతేకాకుండా, కొందరు బడా నేతలు తమ వ్యక్తిగత స్వార్థాల కోసం కాంగ్రెస్ పార్టీ పదవులను, ప్రభుత్వ పథకాలను దుర్వినియోగం చేస్తూ, అవి తమ అనుచరుల కిందకు వెళ్లేలా చూస్తున్నారన్నారు. పార్టీకి నిజంగా నిష్ఠతో పనిచేసిన కార్యకర్తలు అడ్డు వస్తే వారిపై తప్పుడోవ పట్టించే కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఇది పార్టీ పరువును దిగజార్చే చర్యలుగా అభివర్ణించారు. ఇక త్వరలో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలోనూ ఈ నేతలు తమ రాజకీయ స్వార్థాల కోసం మాత్రమే వ్యవహరిస్తున్నారని విమర్శించారు.



పార్టీ గెలిచినా ఓడినా తమకు సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తూ, పార్టీ విలువలను తాకట్టు పెడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో తప్పుడు కేసులు, అవమానాలు భరించిన కాంగ్రెస్ కార్యకర్తలకు ఎన్నికల తర్వాత కూడా న్యాయంగా స్థానం కల్పించకుండా, టీఆర్ఎస్ కోవర్టులకు పదవులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓటు శాతం పెరిగినా, ఎంపీ ఎన్నికల్లో పార్టీ ఓటు శాతం పెరగకపోవడం దానికే నిదర్శనమని అన్నారు. ఇలా కొనసాగితే పార్టీ భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని, కాంగ్రెస్ హైకమాండ్ ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని మధుకర్ విజ్ఞప్తి చేశారు. పార్టీ విలువలను కాపాడాలని, పాత జెండాదారుల కష్టాన్ని గుర్తించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# సామాజిక మాధ్యమాల ప్రభావంపై అవగాహన




**వరంగల్ వాయిస్, వరంగల్:** ఎనిమిదవ గర్ల్స్ బెటాలియన్, తెలంగాణ వరంగల్ ఆధ్వర్యంలో ఈ నెల 14న పీటీసీ మామునూరులో ప్రారంభమైన ఎన్సీసీ శిక్షణా శిబిరం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ శిబిరంలో ఎన్సీసీ డ్రిల్, ఆయుధాల వినియోగ శిక్షణ (వేపన్ ట్రైనింగ్), ఫైర్ ఫైటింగ్, స్వయంరక్షణ (సెల్ఫ్ డిఫెన్స్), టెంట్ పిచ్చింగ్, సైబర్ క్రైమ్ అవగాహన వంటి అనేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. శిబిరం ఆరో రోజు "భరోసా", "షీ టీం" సిబ్బందితో కలిసి ఒక ప్రత్యేక ఆహ్వాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్సై కె. విద్యాసాగర్ మాట్లాడుతూ, నేటి యువత సోషల్ మీడియా ప్రభావంతో తప్పు దిశలో పోతున్నందున, దీనివల్ల ఎదురయ్యే సమస్యలపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భరోసా టీం ప్రతినిధి కె.రజిత పిల్లలకు "పోక్స్" చట్టం (POCSO Act) గురించి వివరించారు. పిల్లలు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్న దశల్ని వివరించి, తగిన రక్షణ చర్యల గురించి చెప్పారు. క్యాంప్ కమాండెంట్ కల్నల్ రవీంద్ర కుమార్ రవి మాట్లాడుతూ, నేటి యువత సామాజిక మాధ్యమాల (సోషల్ మీడియా) ప్రభావానికి లోనై కీలుబొమ్మల్లా మారిపోతున్నారని, యువత ఈ వలయంలో నుంచి బయటపడాలని, దేశ అభివృద్ధిలో తమ పాత్రను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే దిశగా దురలవాట్లను వదిలి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ విజయ కుమార్, సీనియర్ జెసివో రమణ రావు, పీఐ సిబ్బంది, ఏఎన్ఓలు డాక్టర్ సబిత, వీరు నాయక్, మేరీ జయంతి, రబ్బాని, మానస జీ.సీ.ఐలు సుజిత, గాయత్రి పాల్గొన్నారు.

# ఓంకార్ ఆశయాలను వక్రీకరించే ద్రోహులకు తగిన శిక్ష తప్పదు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మహనేత, అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ ఓంకార్ స్థాపించిన ఎంసీపీఐ, ఎంసీపీఐ(యు) పార్టీలు రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో, నవ సమాజ నిర్మాణం కోసం ఏర్పడినవని, అలాంటి ఆశయాలను వక్రీకరించే వారి గురించి ఉపేక్షించేది లేదని ఎంసీపీఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి హెచ్చరించారు. సోమవారం వరంగల్‌లో, ఎంసీపీఐ పేరుతో కొందరు అర్హతలేని వ్యక్తులు 'ప్రథమ మహాసభలు'పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలుసుకున్న ఎంసీపీఐ(యు) కార్యకర్తలు అక్కడికి చేరుకొని జెండాలు, ఫ్లెక్సీలను తొలగించారు. చందర్ రావు లాంటి ద్రోహులు కమ్యూనిస్టు ఉద్యమానికి మచ్చ తెస్తున్నారు అంటూ నినాదాలతో బైఠాయించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు (ఏసీపీ, సీఐ, ఎస్ఐ) అక్కడికి చేరుకొని, ఎంసీపీఐ పేరుతో మరిన్ని కార్యక్రమాలు జరగకుండా జెండాలు తొలగిస్తామని, ఓంకార్ చిత్రపటాలు, ఫ్లెక్సీలు వాడకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన తర్వాత ఆందోళన విరమించబడింది. ఈ సందర్భంగా గోనె కుమారస్వామి మాట్లాడుతూఎంసీపీఐ, ఎంసీపీఐ(యు) పార్టీలు అమరుల త్యాగాలతో ఏర్పడ్డవని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఓంకార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న ఏకైక బలమైన పార్టీ ఎంసీపీఐ(యు) మాత్రమేనని తెలిపారు.చందర్ రావు లాంటి వ్యక్తులు డ్రామాల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించడాన్ని ఉపేక్షించేది లేదని, తప్పనిసరిగా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు మంద రవి, ఎన్. రెడ్డి, హంసా రెడ్డి, గుండెబోయిన చంద్రయ్య, కంచ వెంకన్న, నర్ర ప్రతాప్, కుసుంభ బాబురావు, కన్నం వెంకన్న, వంగల రాగసుధ, గద్దం నాగార్జున, కనకం సంధ్య, మాస్ సావిత్రి, నూకల ఉపేందర్, కర్ర రాజిరెడ్డి, మహమ్మద్ రాజా సాహెబ్, గుగులోత్ అరుణ్ నాయక్, మహమ్మద్ ఇస్మాయిల్, గూడ సురేష్, బత్తిని కుమారస్వామి, సోమిడి రవి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవానికి ఏర్పాట్లు చేయాలి




**వరంగల్ వాయిస్, ములుగు:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జూన్ 2న ఘనంగా జరిపేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జీ, సంపత్ రావుతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా ప్రతి శాఖ కూడా తాము చేపట్టే చర్యలపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్ ఆవరణంలో జరగనున్న వేడుకల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదికను సమగ్రంగా తయారుచేయాలని ఆదేశించారు.

**ప్రజావాణి ఫిర్యాదులపై ఆదేశాలు..**

సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 40 ఫిర్యాదులు అందగా, వీటిలో భూ సంబంధిత సమస్యలు 13, గృహ నిర్మాణానికి సంబంధించినవి 15, పెన్షన్ సమస్యలు 2, ఉపాధి కల్పనకు 1, ఇతర శాఖలకు సంబంధించినవి 9 దరఖాస్తులు వచ్చాయి. ఈ ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా తక్షణమే సంబంధిత శాఖలకు పంపించి పరిష్కారం అందించాలని అధికారులకు కలెక్టర్ దివాకర్ సూచించారు. ప్రజావాణికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల సమస్యలు త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్కిల్ స్టార్స్ ఎర్లీ లెర్నింగ్ క్యాంపస్ గ్రాండ్ ఓపెనింగ్

## హాజరైన పలువురు ప్రజాప్రతినిధులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** పట్టణంలోని కిషన్‌పురలో స్కిల్ స్టార్స్ స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎర్లీ లెర్నింగ్ క్యాంపస్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముందు ఎస్వీఎస్ విద్యా సంస్థల చైర్మన్ ఎర్రబెల్లి తిరుమలరావు, వైస్ చైర్మన్ డాక్టర్ సువర్ణ ప్రత్యేక పూజలు నిర్వహించి హోమంలో పాల్గొన్నారు. ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్. నాగరాజు, ఎంపీ కడియం కావ్య ముఖ్య అతిథులుగా హాజరై, స్కిల్ స్టార్స్ విద్యా సంస్థల ఫౌండర్ అనూప్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్యాంపస్‌ను పరిశీలించిన వారు స్కూల్ డిజైన్ అద్భుతంగా ఉందని ప్రశంసలు కురిపించారు. క్యాంపస్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ భాను ప్రసాద్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, మాజీ మేయర్ రాజేశ్వర్ రావు, ప్రముఖ వైద్య నిపుణులు శివ సుబ్రహ్మణ్యం, రమేశ్, సుమిత్ర, శ్రావణ్ కుమార్, రామారావు, కాజీపేట ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి, జనార్దన్ తదితరులు పాల్గొని, స్కూల్ యజమాన్యాన్ని అభినందించారు.



# హలో మాదిగ... చలో వరంగల్



**వరంగల్ వాయిస్, పరకాల :** భారత అత్యున్నత పౌర పురస్కారం అయిన పద్మశ్రీని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా స్వీకరించిన మంద కృష్ణ మాదిగ ఈ నెల 31న ఢిల్లీ నుంచి వరంగల్ నగరానికి విచ్చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలకేందుకు ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల శ్రేణులు జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ వద్ద చేరాలని ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపోగు సురేష్ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం పరకాల మండల కేంద్రంలో, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సిలువేరు ప్రవీణ్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన రుద్రపోగు సురేష్ మాదిగ ఈ వివరాలు వెల్లడించారు. 31న వరంగల్‌లోని కాళోజీ కళాక్షేత్రంలో ఎమ్మార్పీఎస్,యు అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సమావేశం జరగనుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు మంద రాజు మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్ను దినేష్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి ఏక్ శంకర్ మాదిగ, బందారి సురేందర్, జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ, అనుబంధ సంఘాల నాయకులు బొచ్చు ప్రశాంత్ మాదిగ, పెండేలా మహేందర్ మాదిగ, బొట్ల యాకుబ్ మాదిగ, చిలువేరు సదానందం మాదిగ, నాగలి రాజు మాదిగ, బొచ్చు భారత్ మాదిగ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నుంచి కోకిల అరవింద్ మాదిగ, బొచ్చు నవదీప్ మాదిగ, బోట్ల జాన్ మాదిగ, మంద రాంచరణ్ మాదిగ మండల అధ్యక్షులు, కార్యదర్శులు, అలాగే ఎమ్మార్పీఎస్ గ్రామ నాయకులు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభ అనంతరం పరకాల మండల కమిటీ ఆధ్వర్యంలో రుద్రపోగు సురేష్ మాదిగను శాలువాతో ఘనంగా సన్మానించారు.

# ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

## మెపా రాష్ట్ర కార్యదర్శి తాళ్ల రవి ముదిరాజ్



**వరంగల్ వాయిస్, పరకాల :** ఈనెల 25న ములుగు జిల్లా వెంకటాపూర్ లో ముదిరాజ్ ల సింహగర్జన సభ చైతన్య ర్యాలీకి ఎన్ని అడ్డంకులు ఎదురొచ్చిన ధైర్యంగా ఎదుర్కొంటూ,అందరం ఒక తాటిపై వచ్చి సభను సక్సెస్ చేశామని, సభకు అహర్నిశలు కష్టపడి విజయతీరాలకు చేర్చిన మెపా ఫౌండర్స్ మెంబర్స్, మెపా కోర్ కమిటీ సభ్యులకు, పిలవగానే సభకు వచ్చిన ముఖ్య అతిథులకు, ముదిరాజ్ బంధు మిత్రులకు, శ్రేయోభిలాషులకు, వివిధ జిల్లా, మండల, గ్రామాల ముదిరాజ్ కుల బాంధవులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మెపా రాష్ట్ర కార్యదర్శి తాళ్లరవి ముదిరాజ్ తెలిపారు. వారు మాట్లాడుతూ ముదిరాజ్ ల బలగం, బలాన్ని, గళాన్ని చాటి చెప్పామని, మన హక్కుల పిల్లల బంగారు భవిష్యత్తు కోసం విద్య, ఉద్యోగం, సాధికారత లక్ష్యంగా ముందుకు వెళ్దామని తెలిపారు.

# పైలట్ ప్రాజెక్టుగా రూ.95 కోట్లతో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్:** స్థానిక మున్సిపాలిటీ పరిధిలో రూ. 95 కోట్ల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ ప్రకటించారు. అలాగే, మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రూ. కోటి 10 లక్షలతో పలు రహదారుల జంక్షన్ల అభివృద్ధి, సుందరీకరణ, పచ్చదనం పనులకు ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రహదారుల విస్తరణ వల్ల భూములు కోల్పోయిన బాధితులకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో జాప్యంపై రైతుల ఆగ్రహం



**వరంగల్ వాయిస్, మల్హర్ :** ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా మండలంలోని తాడిచెర్లలో రైతులు ధర్నా నిర్వహించారు. గత కొన్ని రోజులుగా సెంటర్ నిర్వాహకులు కాంటలు నిర్వహించ కుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి పోయిందని, అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకున్న దాఖలాలు లేవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధర్నా వల్ల కిలో మీటర్ మేర బొగ్గు లారీలు నిలిచిపోయాయి. అనంతరం రైతులు రోడ్డుపై వంటా వార్పు నిర్వహించారు. తహసీల్దార్ రవి కుమార్, సింగిల్ విండో చైర్మెన్ ఇప్ప మొండయ్య, సీఈఓ ధర్నా స్థలానికి చేరుకుని ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి రేపటి నుంచి కొనుగోళ్లు జరుపుతామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. మరో వైపు కొయ్యూరు, వల్లెంకుంట గ్రామాల రైతులు కొయ్యూరు పోలీసు స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించి ధాన్యం కొనుగోళ్లు వెంటనే చేపట్టాలని నిరసన వ్యక్తం చేశారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** మండలంలోని కన్నూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన “రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు” కార్యక్రమంలో శాస్త్రవేత్తలతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తవుటం ఝాన్సీరాణి రవీందర్, వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, డైరెక్టర్ అనిల్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ, రైతులు శాస్త్రీయ పద్ధతులను అవలంబించి, మెలకువగా వ్యవహరిస్తే అధిక దిగుబడి సాధించి మంచి లాభాలను పొందవచ్చని సూచించారు. రైతుల అభివృద్ధే లక్ష్యంగా ఈ విధమైన కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# లంబడికుంట చెరువులో మొరం దందాను అరికట్టాలి



**వరంగల్ వాయిస్, రేగొండ :** ధనార్జనే ధ్యేయంగా ట్రాక్టర్ యజమానులు చెరువుకుంటల నుంచి మొరం దందా కొనసాగిస్తూ చెరువు ఆనవాళ్లు లేకుండా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండలంలోని రావులపల్లె గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ ప్రజలు స్థానిక తాసిల్దార్ శ్వేతకు వినతి పత్రాన్ని అందజేశారు. రేగొండ గ్రామ పంచాయతీ రావులపల్లిలో గల లంబాడి కుంటలో మొరం దందాపై ఎస్సీ కాలనీ వాసులు ఆందోళనకు గురై సోమవారం తహసీల్దార్ కార్యాలయానికి తరలివెళ్లి వినతి పత్రాన్ని అందజేశారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు చెరువును కాపాడాలని, మొరం తరలిస్తున్న ట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని, చెరువుకుంటలను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, చట్ట ప్రకారం కేసులో నమోదు చేసి చెరువుకుంటలను కాపాడాలని వారు అన్నారు. ఇప్పటికైనా సంబంధిత మండల అధికారులు స్పందించి చెరువులు కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పెండెల రవి, రత్న మల్లయ్య, మేకల పోషాలు,పెండల. చిరంజీవి, మేకల రాజు, పెండెల రాజు, రత్న మొగిలి, రత్న మధు మేకల శివ, తదితరులు ఉన్నారు.

# ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చే ఆలోచనలో సర్కార్..!

- కార్పొరేషన్ ఏర్పాటు చేసింది రేవంత్ సర్కారే
- ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్



**వరంగల్ వాయిస్, ములుగు :** ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏ కేటగిరీలో చేర్చే అంశాన్ని తెలంగాణ రేవంత్ రెడ్డి సర్కార్ పరిశీలిస్తోందని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తెలిపారు. అనేక ఏళ్లుగా నిరీక్షణలో ఉన్న ముదిరాజ్ కార్పొరేషన్‌ను రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పాటు చేయడం ముదిరాజ్‌లకు ఊతం ఇచ్చిన చర్యగా ఆయన అభివర్ణించారు. మెపా ఆధ్వర్యంలో ములుగులో నిర్వహించిన “ముదిరాజ్ సింహగర్జన –చైతన్య ర్యాలీ” కార్యక్రమానికి పెద్ద ఎత్తున ముదిరాజ్ సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ ర్యాలీని మెపా వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్, మన ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జగన్మోహన్, మెపా రాష్ట్ర అధ్యక్షుడు రేగుల మొగిలి ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీసీ రమేష్ హాజరయ్యారు. హనుమకొండలోని కొత్తగట్టు శ్రీనివాస్ నివాసం నుంచి 100 కార్లతో ములుగు వరకు ర్యాలీగా బయలుదేరి, గట్టమ్మ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి బైక్ ర్యాలీ ద్వారా వెంకటాపూర్ సభాస్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బొర్ర జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ “కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ముదిరాజ్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది. గత ప్రభుత్వాలు ముదిరాజ్‌లను రాజకీయంగా వాడుకున్నా, మద్దతు మాత్రం ఇవ్వలేదు. కానీ ఈ ప్రభుత్వం హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తోంది. ముదిరాజ్‌ల బీసీ డీ నుంచి బీసీ ఏ కేటగిరీలోకి మారే డిమాండ్‌ను కూడా ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. త్వరలో హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించి ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం,” అని తెలిపారు. ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ మాట్లాడుతూ “ముదిరాజ్‌లు రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న సామాజిక వర్గాల్లో ఒకటి. అయినా వారి సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కావడం లేదు. బీసీ ఏలో చేర్చే ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేయాలి,” అని డిమాండ్ చేశారు. అలాగే, మెపా వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ “ఏండ్లుగా ముదిరాజ్‌లు రాజకీయ హామీలకు బలవుతున్నారు. రాష్ట్రంలో గణనీయమైన జనాభా ఉన్నప్పటికీ, చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం లేకుండా పోయింది. రాజకీయ పదవుల విషయంలోనూ తీవ్ర అన్యాయం జరుగుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, ముదిరాజ్‌లను బీసీ ఏ కేటగిరీలో చేర్చాలని మేము కోరుతున్నామని అన్నారు.

# ప్రజావాణి ఆర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి



**వరంగల్ వాయిస్, జనగామ :** జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా (85) ఆర్జీలను స్వీకరించారు.ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తగిన చర్యలకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వాటిని పెండింగ్ లో లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ ప్రజావాణిలో ప్రత్యేక ఉప కలెక్టర్ లు సుహాసిని, హనుమాన్ నాయక్, డీఆర్డీఓ వసంత, డీపీవో స్వరూప, డీఏఓ రామారావు నాయక్, గృహ నిర్మాణ శాఖ అధికారి మాత్రు నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాల వారితో సమన్వయ పరుస్తూ దరఖాస్తుదారులకు దిశ నిర్దేశం చేసి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ విధంగా వివిధ శాఖల కు చెందిన ( 122 ) మొత్తం దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు రవాణా తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలపై సమీక్ష నిర్వహించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీసీఓ వెంకటేశ్వర్లు, సీపీఓ సుబ్బారావు, డీఏఓ విజయనిర్మల, హార్టికల్చర్ అధికారి మరియన్న, గ్రౌండ్ వాటర్ డీడీ సురేష్, డీవీహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, మత్స్య శాఖాధికారి వీరన్న, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, డీపీఓ హరిప్రసాద్, జిల్లా అధికారులు, వివిధ మండలాల డిప్యూటీ తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**◆ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు**



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పాత బజార్ నుంచి కొత్త బజార్‌కు వెళ్లే పాదచారుల సౌకర్యార్థం, మహబూబాబాద్ రైల్వే స్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు రైల్వే అధికారులను కోరారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్‌ను రూ.43 కోట్ల వ్యయంతో విమానాశ్రయ స్థాయి ప్రమాణాలు, అత్యాధునిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తున్న అమృత్ భారత్ రైల్వే స్టేషన్ ప్రాజెక్టు పనులను ఆయన పరిశీలించారు. ప్రయాణికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంబంధించి, రైల్వే స్టేషన్ సూపరిండెంట్‌కు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్సీ రవీందర్ రావు మాట్లాడుతూస్టేషన్ గుండా పాదచారులు వెళ్లే సమయంలో టికెట్ లేకపోవడం వల్ల టికెట్ కలెక్టర్లు అపరాధ రుసుములు విధించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇలాంటి సమస్యల నివారణకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి అత్యవసరమని పేర్కొన్నారు. అలాగే, జిల్లా కేంద్రంగా ఉన్న మహబూబాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని, ఢిల్లీ వైపు వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వరంగల్ వైపు రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించడంతో పాటు వృద్ధులు, వికలాంగులు నేరుగా రైల్వే స్టేషన్‌కు చేరుకునేలా నాలుగో ప్లాట్‌ఫామ్ నిర్మించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్
సినిమా
సోమవారం 25 మే 2025
7

# అంజలి టాలెంట్‌ను గుర్తించని టాలీవుడ్



హీరోయిన్ అంజలి గురించి పరిచయం అక్కర్లేదు. తెలుగు అమ్మాయి అయినప్పటికి తమిళంలో స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. టాలీవుడ్‌లో మాత్రం ఎప్పుడూ ఛాన్సుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి.  వెంకీ, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోలు జతకట్టిన.. అవకాశాలు మాత్రం దక్కడం లేదు. ఆమె మంచి నటిగా గుర్తింపు పొందినా పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్రజెంట్ ఆమె చేతిలో ఒక్కటంటే ఒక్క తెలుగు సినిమా కూడా లేదు. గీతాంజలి మళ్లీ వచ్చింది, గేమ్స్ ఆఫ్ గోదావరి, గేమ్ ఛేంజర్ లాంటి వరుస ఫ్లాపులు ఆమెకు ఛాన్సులు లేకుండా చేస్తున్నాయి. గ్లామర్ షో చేస్తూ టాలెంట్ ఉన్నప్పటికి.. టాలీవుడ్ దర్శకులు ఆమెను కన్సిడర్ చేయడం లేదు. కానీ..తెలుగు ఇండస్ట్రీ కాదంటున్నా.. తమిళ చిత్ర పరిశ్రమ అంజలికి ఎప్పుడూ ఛాన్సులు ఇస్తూనే ఉంది. రీసెంట్‌గా 'మదగజరాజా'తో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ తెలుగమ్మాయి.. ప్రస్తుతం కోలీవుడ్‌లో రెండు సినిమాలు చేస్తోంది. 'ఈగై' తో పాటు– 'పరందు పో' అనే మూవీ చేస్తోంది. పరాయి ఇండస్ట్రీ హీరోయిన్స్ ని కోట్లు పెట్టి తీసుకుంటారు.. కానీ తెలుగు టాలెంటెడ్ యాక్టర్స్ ను మాత్రం గుర్తించరు అనే అపవాదు ఎప్పటి నుంచో ఉంది. ఇక అంజలి విషయంలో ఇదే జరుగుతుంది.






# కన్నప్పలో ప్రభాస్ పాత్ర అమోఘం

### ప్రమోషన్ కార్యక్రమంలో మంచు విష్ణు

కన్నప్ప ప్రమోషన్లు జోరుగా సాగుతున్నాయి. జూన్ 27న వస్తున్న ఈ సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభాస్, కాజల్, అక్షయ్ కుమార్, మోమన్ లాల్ కీలక పాత్రల్లో చేస్తున్న సంగతి తెలిసిందే కదా. అయితే ప్రభాస్ పాత్ర గురించి పెద్ద చర్చ జరుగుతోంది. ఇప్పటికే ప్రభాస్ పాత్ర గురించి మంచు విష్ణు రకరకాల కామెంట్లు– చేస్తూ వస్తున్నాడు. తాజాగా ప్రభాస్ పాత్ర కన్నప్పలో ఎంత టైమ్ ఉంటుందో చెప్పి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు. ఈ సినిమాలో ప్రభాస్ ను అతిథి పాత్ర కోసం తీసుకోవాలని ముందుగా అనుకున్నాం. కానీ తర్వాత 30 నిముషాల వరకు ప్రభాస్ పాత్రను పెంచేశాం. చివరి 50 నిముషాలు ప్రభాస్ ను ప్రేక్షకులు చూసి ఎంజాయ్ చేస్తారు. నాకు తెలిసి ఈ పాత్ర ప్రభాస్ లైఫ్ లో ది బెస్ట్ అవుతుందని నేను అనుకుంటు–న్నాను. పాత్ర అద్భుతంగా వచ్చింది. ప్రభాస్ హైట్, ఫేస్ కట్ అవన్నీ దృష్టిలో పెట్టు–కుని డిజైన్ చేశాం. ప్రభాస్ కు మా నాన్న మోహన్ బాబుకు మధ్య వచ్చే సీన్లు అద్భుతంగా ఉంటాయి. ఇందులో మోహన్‌లాల్ పాత్ర 15 నిమిషాలు, అక్షయ్ కుమార్ 10 నిమిషాలు కనిపిస్తారు. సినిమా మొత్తం3 గంటల 10 నిమిషాలు ఉంటుంది. ప్రభాస్ పాత్ర మూవీపై మంచి ఇంపాక్ట్ చూపిస్తుంది' అంటూ చెప్పారు విష్ణు.

# 28న మిరాయ్ మూవీ టీజర్

హనుమాన్' మూవీతో తేజ సజ్జా మార్కెట్ ఎలా పెరిగిందో తెలిసిందే. ఒక్కసారిగా పాన్ ఇండియా హీరో అయ్యాడు. తెలుగు సూపర్ హీరోగా మారిపోయాడు. దీంతో  తన తదుపరి ప్రాజెక్టులు ఆచితూచి ఎంచుకుంటూ వస్తున్న తేజ, ప్రస్తుతం 'మిరాయ్' అనే చిత్రంలో ఫుల్ బిజీగా ఉన్నాడు. సూపర్ యోధ పాత్ర కోసం మరోసారి కంప్లీట్‌గా మేకోవర్ అయ్యారు తేజ. మనోజ్ మంచు విలన్‌గా, రీతికా నాయక్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, స్పెషల్ గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. ఇక తాజాగా ఇప్పుడు మూవీ టీం నుంచి అప్డేట్ అయితే వచ్చింది. మే 28న టీ–జర్ రాబోతున్నట్లు– ప్రకటించారు. మిరాయ్ టీజర్ వచ్చిన తర్వాత లెక్క వేరేలా ఉంటు–ందని టీ–ం హైప్ పెంచేస్తోంది. కాగా ఈ ప్రకటనలో భాగంగా ఓ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో తేజ రన్నింగ్ –ట్రైన్ పై వెళ్తు కనిపించాడు. ఇక వీరికి తగ్గట్టు–గా రానా కూడా మిరాయ్ మీద అంచనాలు పెంచే పనిలో పడ్డారు. కాగా ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 8 భాషల్లో, 2డీ, 3డీ ఫార్మాట్లలో గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు.






# పవన్ కళ్యాణ్ సినిమాలు ఆపే దమ్ము ఎవరికీ లేదు

- హరవీరమల్లు విషయంలో తప్పుగా వెళ్లింది
- థియేటర్ల బంద్ అన్నది లేనేలేదు
- మంత్రి దుర్గేశ్‌కు ఇదే విషయం చెప్పా
- మీడియా సమావేశంలో దిల్ రాజ్

పవన్‌కల్యాణ్ సినిమాలను ఆపే దమ్ము, ధైర్యం ఎవరికీ లేదు. మంత్రి దుర్గేష్నాకు ఫోన్ చేస్తే థియేటర్లు మూసివేయరని స్పష్టంగా చెప్పా. తప్పుడుగా సమాచారం వచ్చిందని ఆయనకు వివరించా. జూన్ నెలంతా పెద్ద సినిమాలున్నాయి. ఈ సమయంలో సినీ పరిశ్రమను ఎలా కాపాడుకోవాలనేదే అందరి తపన అని అన్నారు. జూన్, జులై, ఆగస్టు సినిమాలకు కీలక సీజన్. ఇకపోతే అసలు ఈ వివాదం ఎక్కడ మొదలైంది అనే విషయం మీద ఆయన క్లారిటీ ఇచ్చారు. ఏప్రిల్ 19వ తేదీన ఈస్ట్ గోదావరి డిస్ట్రిబ్యూటర్స్ ఎగ్జిబిటర్స్ అందరూ ఒక మీటింగ్ పెట్టుకున్నారు. అప్పుడు ఆ మీటింగ్ లో ఎగ్జిబిటర్లు వాళ్లకున్న సమస్యలు చెప్పుకొని రెంటల్ విధానాల్లో సినిమాలు ఆడిస్తే మాకు వర్కౌట్ కావడం లేదు కాబట్టి మాకు పర్సంటేజీ విధానం ఉంటే బాగుంటుందని డిస్ట్రిబ్యూటర్లకు చెప్పడం జరిగింది.   ఈ క్రమంలోనే ఈస్ట్ గోదావరిలో డిస్ట్రిబ్యూటర్లు ఎగ్జిబిటర్లు మీటింగ్ పెట్టుకుని వారు ఈ విధానం తీసుకురావాలని కోరడం జరిగింది. అయితే డిస్ట్రిబ్యూటర్లు ఆ విషయాన్ని ఒప్పుకోలేదు. అదే విషయం మా హైదరాబాదులో ఉన్న నిర్మాతల దృష్టికి వచ్చింది. ఏప్రిల్ 26వ తేదీన నిర్మాతల గిల్డ్ మీటింగ్ జరిగింది. ఆ మీటింగ్ సమయానికి ఒకవేళ జూన్ 1వ తేదీకి వారు కోరుకున్న విధంగా పర్సంటేజీ విధానంలో సినిమాలు ఆడిరచకపోతే సినిమా థియేటర్లో ఆపాలనే నిర్ణయం తీసుకున్నట్లు మా దృష్టికి తీసుకువచ్చారు. ఇది ఎగ్జిబిటర్లు డిస్ట్రిబ్యూటర్లు  మధ్య ఈస్ట్ గోదావరి జిల్లాలో జరిగిన సంఘటన.. అది మా గిల్డ్ దృష్టికి వచ్చినప్పుడు గిల్డ్ లో ఉన్న నిర్మాతలు అందరూ అసలు వాళ్ళకి ఎందుకు వర్కౌట్ కావడం లేదు అని ఆలోచించి, ఒక ఆరు నెలలు వారికి అవుతున్న ఖర్చు ఏమిటి వారికి వస్తున్న ఆదాయం ఏమిటి అనే విషయాలు బేరీజు వేసి వారికి ఎందుకు వర్కౌట్ అవడం లేదు అనేది పరిశీలించడం కోసం వారిని స్టేట్‌మెంట్స్ తీసుకురావాలని అడుగుదామనుకున్నాం. వచ్చినప్పుడు డిస్కషన్ లో పెట్టి నిజంగా ఎగ్జిబిటర్లకు సమస్య ఉందా లేదా అనేది పరిశీలించాలి అనుకున్నాం.



# పచ్చందాల పూలదారి..

## అందాన్ని పంచుతున్న కాషాయ వర్ణపూలు

ప్రతి పల్లెను హరిత గ్రామంగా మార్చేందుకు గత ప్రభుత్వం చేపట్టిన హరితహారం నేడు సత్ఫలితాలు ఇస్తోంది. ప్రధాన రోడ్ల వెంట నాటిన మొక్కలు ఏపుగా పెరిగి పచ్చదనం పంచుతున్నాయి. మానుకోట–డోర్నకల్ రోడ్డు వెంట ఉన్న చెట్లు ప్రజలకు, వాహనదారులకు ఆహ్లాదాన్ని అందిస్తున్నాయి. కిలో మీటరు మేర రోడ్డుకు ఇరువైపులా విస్తరించిన గుల్ మోహర్ చెట్లకు పూసిన పూలు బాటసారులకు స్వాగతం పలుకుతున్నాయి. కాషాయ వర్ణంలో విరగబూసిన పూలు చూపరులకు కనువిందు చేస్తున్నాయి. వేసవిలో నీడను, చల్లదనాన్ని పంచుతున్నాయి. ఈ మార్గంలో వెళ్తున్న వారికి పూల పందిరిలో పయనిస్తున్నామా అన్న అనుభూతిని కలిగిస్తున్నాయి. దీంతో ప్రకృతి ప్రేమికులు, ప్రయాణికులు సెల్ఫీలు దిగుతూ మురిసిపోతున్నారు.

–వరంగల్ వాయిస్, డోర్నకల్



# ఘనంగా ఏసీపీ నలబోల రమేష్ జన్మదిన వేడుకలు

మణుగూరు జెన్కో ఏసీపీ నలుబోల రమేష్ 55వ జన్మదిన వేడుకలు మిత్రుల సమక్షంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, విద్యుత్ శాఖ రిటైర్డ్ అధికారులు గడ్డం లక్ష్మీనారాయణ, ఆడెపు రమణయ్య, మిత్రులు రవీందర్ రెడ్డి, పూజారి విజయ్, మైదంశెట్టి సాంబయ్య తదితరులు ఆయనను శాలువతో సత్కరించి బొకేను అందజేశారు. **– వరంగల్ వాయిస్, హనుమకొండ**

# అందుబాటులోకి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఉత్తర తెలంగాణ ప్రజలకు ఆధునిక వైద్య సేవలను అందించేందుకు వరంగల్‌లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు సూచించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఆర్ అండ్ బి (రోడ్లు, భవనాలు) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి, వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారు. హైదరాబాద్ నుంచి వరంగల్ ఎన్ఐటీ అతిథి గృహానికి చేరుకున్న సీఎస్ రామకృష్ణారావును వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పూల మొక్కలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సమీక్షలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ హెల్త్ డా. నరేంద్ర కుమార్, ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి, ఎస్.ఈ. నాగేంద్ర, ఎల్ అండ్ టి ఏరియా మేనేజర్ సెంకట్ రెడ్డి, కేఎంసీ ప్రిన్సిపాల్ డా.రాంకుమార్ రెడ్డి, ఎంజీఎం హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ఈ హాస్పిటల్ ఉత్తర తెలంగాణకు తలమానికంగా నిలిచి, జిల్లా ప్రజలకు అధునాతన వైద్య సేవలను అందించే కేంద్రంగా మారనుంది. ప్రభుత్వ సంకల్పం మేరకు పనులను వేగవంతం చేసి, హాస్పిటల్‌ను త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సీఎస్ స్పష్టం చేశారు.




# కోటి సభ్యత్వ నమోదుకు శ్రీకారం

- బీసీల సంఘటిత శక్తితో సామాజిక సమానత్వం సాధ్యమే
- పలువురు ప్రముఖుల వెల్లడి

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** సోమాజిగూడ ప్రెస్ క్లబ్ వేదికగా బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో 'బీసీల కోటి సభ్యత్వ నమోదు' కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైంది. శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, విశ్రాంత ఐఏఎస్ అధికారి చిరంజీవులు, మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేశ్ మాట్లాడుతూ, బీసీలు సంఘటితంగా ఉండగలిగితే సాధించలేనిది ఏదీ లేదని, తమ హక్కులను, అవకాశాలను హరిస్తే మౌనంగా ఉండేది లేదని తెలిపారు. రాజకీయ పార్టీలు వేరైనా, సంఘాలు వేరైనా బీసీల రాజ్యాధికార సాధన కోసం ఒక్క తాటిపైకి రావాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా బీసీల కోటి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించాం. మొదటి విడతలోనే పది లక్షల మంది సభ్యత్వాన్ని జూన్ చివరి వరకు నమోదు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. క్రియాశీలక బీసీ నాయకులకు బీమా సదుపాయం, నాయకత్వ ఆసక్తి ఉన్న యువతకు, మహిళలకు కమిటీల్లో అధిక ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా కొత్త నాయకత్వాన్ని నిర్మించేందుకు ఈ కార్యక్రమం సహాయపడుతుందని తెలిపారు. మధుసూదనాచారి మాట్లడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల ప్రజాప్రతినిధుల సంఖ్య పెరగడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. చిరంజీవులు (రిటైర్డ్ ఐఏఎస్) మాట్లాడుతూ, బీసీలు ఇప్పుడే కాకుండా గతంతో పోలిస్తే మరింత చైతన్యవంతంగా మారారని తెలిపారు. ప్రతి బీసీ వ్యక్తి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వామిగా ఉండాలని పిలుపునిచ్చారు. వకుళాభరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ 'ప్రతి బీసీ బిడ్డ – నేను బీసీ రాజ్యాధికార సమితి సభ్యుడిని' అని గర్వంగా చెప్పుకునేలా ఈ కోటి సభ్యత్వాలను సమయానుకూలంగా పూర్తి చేయాలన్నారు. బీజేపీ బీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం బీసీ శక్తిని వెలికితీయడంలో కొత్త అధ్యాయానికి నాంది అని తెలిపారు. దాసు సురేశ్ బృందం చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, జాతీయ బీసీ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఎర్ర సత్యనారాయణ, నందగోపాల్, అడ్వకేట్ శ్రీనివాస్ యాదవ్, వంశీ కృష్ణ, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నేత అరుణశ్రీ, వైద్య రాజగోపాల్, గండి వీరేందర్ గౌడ్, వంగ రవి, చిలువేరు రవీందర్, బండారు పద్మావతి, బొమ్మ నరేందర్, మంద వెంకటస్వామి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన సరస్వతి పుష్కరాలు

- చివరి మూడు రోజులు భారీగా తరలి వచ్చన భక్తులు
- ఆదివారం 3.50 లక్షల మంది పుణ్య స్నానాలు

**వరంగల్ వాయిస్, మహదేవపూర్ :** కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో నిర్వహించిన సరస్వతి పుష్కరాలు సోమవారం ముగిసాయి. గత మూడు రోజులుగా పుణ్య స్నానాలకు భక్తులు పోటెత్తారు. అయితే ఒక్క అదివారం రోజే 3.50 లక్షల మంది ముణ్య స్నానాలు చేసినట్లు అధికారులు ప్రకటించారు. చివరి రోజైన సోమవారం ఈ తాకిడి మరింత పెరిగిందన్నారు. ముగింపు వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. తెలంగాణలో సరస్వతి నది పుష్కరాలు మే 15న ప్రారంభమైన 12 రోజుల పాటు కొనసాగాయి. త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాల కోసం వేలాదిమంది భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్టాల నుంచి నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి నదిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com